# పులి - కంకణం

ఒక ముసలి పులి స్నానం చేసి ఒక చేతిలో దర్భలు, ఒక చేతిలో బంగారు కంకణం చేతపట్టుకుని ఒక కొలను గట్టున కూర్చుంది. ఒక బ్రాహ్మణుడు ఆ కొలను దగ్గరికి నీళ్ళు తాగడానికి వచ్చి ఆ పులిని చూసి భయపడుతుండగా, ఆ పులి " ఓ బ్రాహ్మణుడా, ఇదిగో ఈ బంగారు కంకణం తీసుకుని నీ దరిద్రం పోగొట్టుకో" అని పలికింది.

బంగారం అనగానే మన బ్రాహ్మణుడికి ఆశ కలిగింది...కాని , ఈ పులి క్రూర జంతువు దీనిని ఎలా నమ్మేది అని సందేహపడుతూండగా, పులి " నేను యవ్వనంలో ఉండగా, బోలెడన్ని ఆవుల్ని, చాలా మంది మనుష్యులని చంపి తిని పాపం కూడగట్టుకున్నాను.

అప్పుడు ఒక పుణ్యాత్ముడు నా మీద దయతో ఇక మీదట పశువులని , మనుష్యులని చంపకుండా ఉండి సత్కార్యములు చేస్తూ ఉండమని హితబోధ చేసాడు. అప్పటినుంచి నేను ఇలా దానాలు అవీ చేస్తూ నా పాపం తగ్గించుకుంటున్నాను" అని పలికింది.

ఇలా చెప్పేటప్పటికి మన బ్రాహ్మణుడు పేరాశతో దాని మాటలకి లోబడి ఆ కొలను అవతలి గట్టు మీద ఉన్న పులి దగ్గరికి వెళ్దామని నీట్లో దిగి బురదలో దిగబడ్డాడు.

అప్పుడు పులి " అయ్యో బురదలో దిగబడ్డావు , నేను వచ్చి నిన్ను బయటికి తీస్తాను" అని చెప్పి వచ్చి చక్కా బ్రాహ్మణుడిని తిని దాని ఆకలి తీర్చుకుంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

## మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?

పేరాశ ఎన్నటికీ కూడదు. అన్ని విధాలా ఆలోచించి కాని ఏ పని కూడా చెయ్యరాదు.

Keywords: Telugu Chinna Pillala Kathalu, Pillala Neeti Kathalu, Telugu lo china pillala kosam neeti kathalu, telugu short stories, Puli - Kankanam katha.

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com